జువైనల్ హోంకు మైనర్ల తరలింపు

పోచమ్మమైదాన్, మార్చి 22 : వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాలు నడిపిన ఎనిమిది మంది మైనర్లను శుక్రవారం జువైనల్ కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు వీరిని రెండు రోజుల పాటు బాలల అబ్జర్వేషన్ హోంకు పంపినట్లు మట్టెవాడ సీఐ శ్రీధర్ తెలిపారు. పోచమ్మమైదాన్, ఎంజీఎం సెంటర్, పోతనరోడ్డు, బట్టలబజార్, హెడ్‌పోస్టాఫీసు ప్రాంతాల్లో వీరు పట్టిబడినట్లు పేర్కొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Polu Sravanthi, W/o. Polu Raju, Age: 26 years, Occ: House hold, R/o: H.No. 6-45/15, Kothapally village Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the residential house with open place property bearing G.P. H.No. 6-45/15, to an extent of 253.8 square yards its equivalent to an extent of 211.00 square meters, Tiled roof plinth area 311.43 Square feets, within the boundaries
East: 12' wide own way of Sura Mallaiah
West: 12' wide own way of Sura Sammaiah
North: 18' wide GP Road,
South: Tiled house of Sura Mallaiah
Is situated Kothapally village Bheemadevarapally mandal of Hanamakonda dist.
Date: 22-03-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

కరీంనగర్‌ను స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దా..

- అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా..
- కేంద్రంలో ఏ ప్రభుత్వమున్నా నిధులు తెస్తా..
- ఐదేళ్లలో ఎంపీ బండి సంజయ్ నయాపైసా నిధులు తేలే..
- బీఆర్ఎస్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్
- ఎల్కతుర్తి, భీమదేవరపల్లిలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం

భీమదేవరపల్లి : మాట్లాడుతున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

ఎల్కతుర్తి/భీమదేవరపల్లి, మార్చి 22 : వెయ్యి కోట్లతో కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దా.. ఆది నుంచి అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని కరీంనగర్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సింగారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్కతుర్తి మీదుగా ఎన్‌హెచ్-563 జాతీయ రహదారి తెచ్చిన ఘనత తనదేనన్నారు. ఐదేళ్లు కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి కూడా నయాపైసా తేలేదన్నారు. 2014లో తాను ఎంపీగా ఉన్న సమయంలో హైదరాబాద్ నగరంతో పోటీ పడే విధంగా కరీంనగర్‌ను తీర్చిదిద్దానన్నారు. తన హయాంలోనే కరీంనగర్‌లో ఐటీ టవర్ నెలకొల్పామని చెప్పారు. తన హయాంలోనే కరీంనగర్‌కు రైల్వే లైన్ తీసుకొచ్చానని, జాతీయ రహదారుల కోసం పార్లమెంట్‌లో గళమెత్తానని గుర్తు చేశారు. కరీంనగర్‌లో ట్రిపుల్ ఐటీ కోసం 50 ఎకరాల స్థలం కేటాయించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని ఆరోపించారు. అభివృద్ధి చేయడం చేతగాని బండి సంజయ్ ఇప్పుడు అడ్డగోలుగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి వరకు రైల్వే రైలు మంజూరు చేయించానని, ప్రస్తుతం సిద్దిపేట వరకు రైలు నడుస్తున్నదని, 2025 డిసెంబర్ వరకు కొత్తపల్లి వరకు రైలు నడుస్తుందన్నారు. బండి సంజయ్ ఒక్క నవోదయ బడి తేలేదు.. గుడి తేలేదని విమర్శించారు. హైదరాబాద్ నుంచి రామగుండం వరకు ఉన్న జాతీయ రహదారిని తన హయాంలోనే ఎక్స్‌ప్రెస్ హైవేగా మార్చానని గుర్తు చేశారు. కరీంనగర్ అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలపై ప్రశ్నించేందుకు తనను పార్లమెంట్‌కు పంపించాలని వినోద్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, జడ్పీటీసీ వంగ రవి, హనుమకొండ జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్, ఎంపీపీలు మేకల స్వప్న, జక్కుల అనిత, మండలాధ్యక్షులు తంగెడ మహేందర్, సురేందర్, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్ పాల్గొన్నారు.

భీమదేవరపల్లి మండలాధ్యక్షుడిగా సురేందర్..

బీఆర్ఎస్ భీమదేవరపల్లి మండలాధ్యక్షుడిగా కొత్తపల్లి ఎంపీటీసీ మండల సురేందర్ నియామకయ్యారు. మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ శాలువా కప్పి సన్మానించారు. తనను మండలాధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్‌కు సురేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

శాయంపేట : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

వృద్ధ ఓటర్లకు హోం ఓటింగ్ : కలెక్టర్

శాయంపేట, మార్చి 22 : పార్లమెంట్ ఎన్నికల్లో 85 ఏండ్లు పైబడిన వారికి ఇంటి వద్దే ఓటేసేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మండలంలోని మైలారం, శాయంపేట ప్రభుత్వ పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. బీఎల్‌వోలు, అధికారులతో మాట్లాడారు. 85 ఏండ్లు పైబడిన వారు కోరుకుంటే ఇంటి వద్దే ఓటు వేసేలా అవకాశం కల్పించాలన్నారు. ఈ నెలాఖరు వరకు 18 ఏండ్లు నిండిన వారు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బాలికల హైస్కూల్లో టీచర్ల కొరత కారణంగా విద్యార్థులు చదవలేక పోతున్నారని, భవనం స్లాబ్ కూలిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, ఎన్నికల తర్వాత పంపిస్తానన్నారు. బాలికల హైస్కూల్‌లో ఆరో తరగతి, మైలారం స్కూల్‌లో మూడో తరగతి విద్యార్థులతో ఇంగ్లిష్ పాఠాలను కలెక్టర్ చదివించారు. మైలారంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుభాషిణి, ఎంపీడీవో ఫణిచంద్ర ఉన్నారు.

నడికూడలో చెక్‌పోస్ట్ తనిఖీ..

నడికూడ : నడికూడలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్ట్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్లు నాగరాజు, ఏవీ భాస్కర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ఐ లావుడ్యా నాయక్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

హనుమకొండ : మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ లష్కర్ బజార్‌లోని శిశు గృహం, కాలేజ్ ఎట్ హోమ్‌లో జిల్లా సంక్షేమాధికారి మధురిమ అధ్యక్షన జరిగిన పోషణ పక్షోత్సవం, పోషణ అభియాన్, గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారుల అన్నప్రాసన కార్యక్రమాలకు కలెక్టర్ హాజరై మాట్లాడారు. పౌష్టికాహారానికి సంబంధించిన ప్రతులను ప్రారంభించారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, పరకాల ఐసీడీఎస్ సీడీపీవో భాగ్యలక్ష్మి, ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, మెరుగు శ్రీనివాసులు, దూడం నగేశ్, సంగి చైతన్య, వంచ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నెఫ్రాలజిస్ట్‌ను నియమించాలి

నర్సంపేట, మార్చి 22 : డయాలసిస్ కేంద్రంలో నెఫ్రాలజిస్ట్‌ను నియమించాలని రోగులు కోరుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో నర్సంపేటలోని ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశారు. టెక్నీషియన్ల సహకారంతో రోగులకు డయాలసిస్ నిర్వహిస్తున్నారు. అయితే, సంబంధిత వైద్యులు లేకపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి నెఫ్రాలజిస్ట్‌ను నియంచాలని కోరుతున్నారు.

క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి

వరంగల్, మార్చి 22 : ప్రజల సహకారంతో హనుమకొండను క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని డీఎంహెచ్‌వో సాంబశివరావు అన్నారు. శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. 2024ను వరల్డ్ టీబీ డే థీమ్‌గా గుర్తించిన నేపథ్యంలో టీబీ వ్యాధిపై ప్రజలను చైతన్య పర్చాన్నారు. టీబీ లక్షణాలు ఉంటే వెంటనే పూర్తి స్థాయి చికిత్స అందించాలన్నారు. సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్‌మోహన్‌రావు, డీటీసీవో హిమబిందు, డిప్యూటి డీఎంహెచ్‌వో యాకూబ్ పాషా, ఎన్‌సీడీ అధికారి ఉమాశ్రీ, డాక్టర్ ఇఫ్తాదర్ అహ్మద్, ఇన్‌చార్జి డెమో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చెత్త తరలింపులో వేగం పెంచాలి


తాగునీటి వృథాను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్వినితానాజీ వాకడే

వరంగల్, మార్చి 22 : చెత్త తరలింపులో వేగం పెంచాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె నగరంలోని ఉర్సు, కరీమాబాద్, రంగశాయిపేట, జన్మభూమి జంక్షన్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరాను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. తాగునీటి వృథాను అరికట్టడానికి ఆన్ ఆఫ్ వాల్వ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. చెత్త నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు స్వచ్ఛ ఆటోల ద్వారా తరలించాలన్నారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో రాజేశ్, ఈఈ శ్రీనివాస్, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, ఏఈ ముజామిల్, శానిటరి ఇన్‌స్పెక్టర్ వెంకన్న పాల్గొన్నారు.

వైద్య కళాశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

నర్సంపేటరూరల్, మార్చి 22 : వైద్య కళాశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచేలా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. సర్వాపురం శివారులో నిర్మిస్తున్న వైద్య కళాశాల పనుల పురోగతిని శుక్రవారం ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు చేశారు. నర్సంపేట వైద్య కళాశాలలో ఈ విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కిషన్, టీఎస్ ఎంఐడీసీ అసిస్టెంట్ డైరెక్టర్ రాజగోపాల్, ఆస్పత్రి సూపరింటెండెంట్లు డాక్టర్ గోపాల్, డాక్టర్ మనోజ్‌లాల్, తహసీల్దార్ విశ్వప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

ఎన్నికల నిబంధనలు పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. నర్సంపేట మండలం మహేశ్వరం శివారులోని నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆమె పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలించి పోలీసులు, అధికారులకు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా 9 ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు, 9 స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీంలు, 9 వీడియో వ్యూవింగ్ టీంలను నియమించగా, నర్సంపేట నియోజకవర్గంలో మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, ఏసీపీ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

మ్యాపును పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

అక్రమ లేఅవుట్లు చేస్తే కఠిన చర్యలు

వరంగల్, మార్చి 22 : అక్రమ లే అవుట్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బల్దియా అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఖలీల్ హెచ్చరించారు. శుక్రవారం 31వ డివిజన్ పరిధిలోని న్యూ శాయంపేటలో సర్వే నంబర్ 350, 351లో అనుమతులు లేకుండా చేసిన వెంచర్‌లోని హద్దురాళ్లను ఖలీల్ ఆధ్వర్యంలో డీఆర్ఎఫ్ బృందాలు తొలగించాయి. టీఎస్ బీపాస్‌లో దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందిన తర్వాతే వెంచర్లు చేయాలన్నారు. అనుమతులు లేని లే అవుట్లలో ప్లాట్లు కొనొద్దని ప్రజలను కోరారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

వరంగల్, మార్చి 22 : సీతారామచంద్ర స్వామి దేవస్థానం (చిన్న కోవెల)కు చెందిన సర్వే నంబర్ 809లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించారు. శుక్రవారం కాపువాడ రోడ్డులోని ఆలయ భూమిలో అక్రమంగా నిర్మించిన ప్రహరీని భద్రకాళీ దేవాలయ ఈవో శేషుభారతి, సూపరింటెండెంట్ అద్దంకి విజయకుమార్ పర్యవేక్షణలో కూల్చివేశారు.

మార్కెట్లోకి మహీంద్ర ఎక్స్‌యూవీ 400 ఈఎల్ ప్రో

కారును ఆవిష్కరిస్తున్న రఘునాథ్, కల్యాణ్‌సింగ్ ఠాకూర్

న్యూశాయంపేట, మార్చి 22 : నగర మార్కెట్లోకి మహీంద్ర ఎక్స్‌యూవీ400 ఈఎల్ ప్రో వచ్చింది. శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్‌లోని మహీంద్ర మోటార్‌లైన్ ఆటో షోరూంలో వాహనాన్ని ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ రఘునాథ్, షోరూం సీఈవో కల్యాణ్ సింగ్ ఠాకూర్, సేల్స్ మేనేజర్స్ నవీన్, సలీమ్ ఆవిష్కరించారు.

'సంరక్ష' ఆధ్వర్యంలో వైద్య శిబిరం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

పోచమ్మమైదాన్, మార్చి 22: వరంగల్‌లోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పోచమ్మమైదాన్ జంక్షన్‌లో శుక్రవారం ఉచితంగా డయాబెటిక్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మైఎస్ చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో డయాబెటిక్, బీపీ, రక్త పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డయాబెటిక్ స్పెషలిస్టు డాక్టర్ అజిత్, పోలా మహేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

నగర సమస్యలు పట్టించుకోని మేయర్

పలువురు కార్పొరేటర్ల ఆరోపణ

వరంగల్, మార్చి 22 : నగర సమస్యలను మేయర్ గుండు సుధారాణి పట్టించుకోవడం లేదని పలువురు కార్పొరేటర్లు మండిపడ్డారు. శుక్రవారం కార్పొరేటర్ మరుపల్ల రవి అధ్యక్షతన కార్పొరేటర్లు సిద్దం రాజు, గద్దె బాబు, ఆకులపల్లి మనోహర్, ఆవాల రాధికారెడ్డి, భోగి సువర్ణ, ఈదుల అరుణ, గుగులోత్ దివ్యవాణి, జక్కుల రజిత సమావేశమయ్యారు. మేయర్ నిర్లక్ష్య వైఖరిని దుయ్యబట్టారు. ఎన్నికల కోడ్‌కు ముందే సర్వసభ్య సమావేశం ఏర్పాటుతో పాటు బడ్జెట్ సమావేశం నిర్వహించాలని విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికే పలు డివిజన్లలో తాగునీటి సమస్య ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, మేయర్ మొండి వైఖరితో విసిగిన కార్పొరేటర్లు తమ సమస్యలను కమిషనర్ ముందు ఏకరువు పెట్టేందుకు సిద్ధమయ్యారు. కమిషనర్‌తో కలిసి డివిజన్ల సమస్యలపై చర్చించాలని నిర్ణయించారు.

అధికారుల తీరుపై అసహనం

వర్ధన్నపేట, మార్చి 22: గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అన్నమనేని అప్పారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలపై ప్రజాప్రతినిధులు శాఖల వారీగా అధికారులతో చర్చించారు. వేసవి దృష్ట్యా సమీక్షించి తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటరమణ, ఏఈ రాజేందర్, జడ్పీటీసీ మార్గం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందిని అడ్డుకున్న గిరిజనులు

వర్ధన్నపేట, మార్చి 22: పన్ను వసూళ్లకు వచ్చిన మున్సిపల్ సిబ్బందిని డీసీతండాకు చెందిన గిరిజన మహిళలు శుక్రవారం అడ్డుకున్నారు. తండాలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, పాలక మండలి ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్, తాగునీటి సమస్యలపై నిలదీశారు.

సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ చేసిన సీపీ

ఆత్మకూరు, మార్చి 22 : మండలంలోని చెక్‌పోస్టును శుక్రవారం రాత్రి వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును పరిశీలించారు. సీఐ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

తహసీల్ కార్యాలయం తనిఖీ

సంగెం, మార్చి 22 : సంగెం తహసీల్ కార్యాలయాన్ని శుక్రవారం వరంగల్ ఆర్డీవో సీదం దత్తు సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే కింద భూములు కోల్పోతున్న రైతుల వివరాలను తహసీల్దార్ రాజ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.

ఆలయ భూముల పరిశీలన

మడికొండ, మార్చి 22 : మడికొండలోని వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన సుమారు 9.04 ఎకరాల భూమిని శుక్రవారం ఎండోమెంట్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూమి ఆక్రమణకు గురవుతున్నదని ఫిర్యాదులు అందడంతో అసిస్టెంట్ కమిషనర్ ఆర్ సునీత, ఎండోమెంట్ తహసీల్దార్ సునీత సర్వే చేసేందుకు వచ్చారు. వారి వెంట సంజీవరెడ్డి, రఘుచందర్ ఉన్నారు.

అర్చక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

హనుమకొండ చౌరస్తా, మార్చి 22 : అర్చక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్, బ్రాహ్మణసేవా సమితి గౌరవాధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ కోరారు. ఈ మేరకు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించారు. అర్చక ఉద్యోగుల సమస్యలు, వారికి వేతనాల చెల్లించాలని కోరారు.

HDFC BANK We understand your world
HDFC బ్యాంక్ లిమిటెడ్
డి.నం. 1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాపర్స్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్ - 500016. మొబైల్: +91 - 9550038824

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదవబడే అనుబంధం IV ప్రకారం)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **HDFC** బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన వినియోగదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీ చేసారు. **వివరాలు దిగువ ఇవ్వబడినవి:**

వినియోగదారు పేరు	13(2) నోటీసు తేది	నోటీసు మొత్తం రూ.
హేనా మార్బుల్స్ & గ్రానైట్స్, ప్రాతినిధ్యం వహించు దాని యజమాని: మహమ్మద్ మజీహుద్దీన్	05/05/23 & 28/07/23	**LAN-84004529**కి సంబంధించి రూ. 35,57,039/- (ముప్పై ఐదు లక్షల యాభై ఏడు వేల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే). **LAN-81320905** సంబంధించి రూ. 5,46,785/- (ఐదు లక్షల నలభై ఆరు వేల ఏడు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే).

స్థిరాస్తి వివరణ: తెలంగాణ, వరంగల్ అర్బన్ జిల్లా, వరంగల్ మండలం, మమ్నూర్ గ్రామం వద్ద గల 281 చ.గజాలు లేదా 234.94 చ.మీటర్లకు సమానమైన విస్తీర్ణం, ప్లాట్ నం. 6, సర్వే నం. 68/బిలో గల ఇం.నం. 40-18-41/3 కలిగిన ఇల్లు యావత్తూ యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ విధానం ద్వారా తనఖా. **సరిహద్దులు:** తూర్పు: సి.హెచ్. సామేల్ ఇల్లు, పడమర: అబ్బురబోయిన శ్రీనివాస్ ఇం.నం. 40-18-41/1, ఉత్తరం: ఎం. అశోక్ & బి. నర్సింగం ఓపెన్ ప్లాట్ నం. 7, దక్షిణం: 80'-00" వెడల్పు రోడ్.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ పైన వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **18 మార్చి, 2024**న లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.
తేది: 18/03/2024 **అభీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్ **HDFC బ్యాంక్ లిమిటెడ్.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, **ADELLY SURESH, S/o. ADELLY SANJEEVAIAH** (Old Name), R/o. H.No. 1-02, Regonda Village & Mandal, Jayashankar Bhupalpally Dist.- 506348, T.S., India, have Changed My Name from **ADELLY SURESH** to **ADELLY SURESH REDDY, S/O. ADELLY SANJEEVAREDDY** (New Name), in all my Records. NTW-00

CHANGE OF NAME
★I, **ADELLY SANJEEVAIAH, S/o. ADELLY NARSIMHA REDDY** (Old Name), R/o. H.No. 1-02, Regonda Village & Mandal, Jayashankar Bhupalpally Dist.- 506348, T.S., India. have Changed My name from: **ADELLY SANJEEVAIAH** to **ADELLY SANJEEVA REDDY, S/O. ADELLY NARSIMHA REDDY** (New Name), in all my Records. NTW-00

CHANGE OF NAME
★I, **ZUBEIDA BEGUM, W/O. MOHAMMAD KHAJA MOINUDDIN**, R/o. H.No. 20-11-161, Hussenialam, Middile Fort, Warangal, T.S.- 506002, India. have Changed My Name to **ZUBEDA BEGUM** and solemnly declare. NTW-00

WANTED
jobs Apply Now!
★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523. NTW-321500

ఉచిత వైద్య శిబిరం
★మార్చి 22, 23 శుక్ర, శనివారం ఉచితంగా డెంటల్ OP చూడబడును. ఉచితంగా డెంటల్ మందులు ఇవ్వబడును. యోగనంద హాస్పిటల్, DLR గార్డెన్ ప్రక్కన, ములుగు. సెల్: 7901234546. NTW-322934

HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కానిస్టేబుల్‌ను కొట్టిన యువకుడిపై కేసు

పోచమ్మమైదాన్, మార్చి 22: కానిస్టేబుల్‌ను రాయితో కొట్టిన ఘటనపై మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదు చేశారు. సీఐ తుమ్మ గోపి కథనం ప్రకారం.. రంగంపేటకు చెందిన నాని చికిత్స కోసం వచ్చిన మహిళలపై ఎంజీఎం సెంటర్‌లో అసభ్యకరంగా ప్రవర్తించాడు. పెట్రోలింగ్‌లో ఉన్న ఎస్సీఎఫ్ కానిస్టేబుల్ కమలాకర్ అడ్డుకోగా అతడిపై నాని రాయితో దాడి చేశాడు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

వేధిస్తున